



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక





సంపుటి: 01 సంచిక : 276. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.20.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

పటాన్‌చెరు :అమృత్ తెలంగాణ: కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, తద్వారా యువతకు దానిపై పట్టు సాధించే వీలు కలుగుతుందని నాస్కామ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కార్నిక్ తెలిపారు. హైదరాబాద్ ప్రాంగణంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, సాంకేతికతలను స్వీకరించాలని చెప్పారు. వేగంగా మారుతున్న వాతావరణానికి అనుగుణంగా మార్పులను అర్థం చేసుకుంటూ, అభివృద్ధి పథంలో సాగే మనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రపంచంలో మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం లేదన్నారు.

ప్రభావవంతమైన నాయకత్వం, బృంద కృషికి భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి, ప్రేరణ, సంబంధాల నిర్వహణ యువతలో కీలకమని వివరించారు.గీతం అధ్యక్షులు, విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ.. స్నాతకోత్సవ పట్టాలను స్వీకరిస్తున్న వారంతా ఉన్నత లక్ష్యాలతో తమ కలలను నిజం చేసుకోవాలని చెప్పారు. అదే సమయంలో సమాజానికి తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. గీతం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ.. సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ దృష్టి అనువాద పరిశోధన, అంతర్ విభాగ (ఇంటర్ డిసిప్లినరీ) అభ్యాసంపై ఉందని తెలిపారు.

2002 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు

హైదరాబాద్ ప్రాంగణంలోని ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్ విభాగాల నుంచి దాదాపు 2002 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 1,638 మంది యూజీ, 264 మంది పీజీ విద్యార్థులు ఉన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యాన్ని




ప్రతిబింబించేలా 100 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు ప్రదానం చేశారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 32 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. ముగ్గురు విశిష్ట వ్యక్తులకు గీతం గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశారు. అందులో కల్పక్కంలోని ఇందిరాగాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీసీఏఆర్) పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, ప్యాడ్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన అరుణాచలం మురుగనాథం, గ్రామీణ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఆర్‌వీఆర్‌గా పేరొందిన ఆర్.వెంకటేశ్వరరావుకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్) అవార్డును ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ, అదనపు ఉ ప కులపతులు ప్రొఫెసర్ వై.గౌతంరావు, ప్రొఫెసర్ డిఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, పాలకమండలి సభ్యులు, కేఎస్ పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులు బాలికలను నిరుత్సాహపరుస్తున్నాయి: ప్రియాంక గాంధీ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నోయిడాలోని వైద్య విద్యార్థి ఆత్మహత్యపై ప్రియాంక గాంధీ స్పందించారు. లైంగిక వేధింపులతో దేశవ్యాప్తంగా బాలికలను చదువుల్లో నిరుత్సాహపరుస్తున్నారని ఆమె ఆవేదన వక్తం చేశారు. ఒడిశాలో బలవంతంగా బీఈడీ విద్యార్థి సూసైడ్ చేసుకునేలా చేశారని, అదే తరహాలో ఘటన నోయిడాలోని శారద యూనివర్సిటీలో చోటుచేసుకుందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు.

"ఉపాధ్యాయులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మన విద్యాసంస్థలు మన పిల్లలకు సురక్షితంగా లేవా? జీవితమే సురక్షితంగా లేని చోట వారు మెరుగైన జీవితం గురించి ఎలా కలలు కంటారు? జీవితంలోని ప్రతి దశలోనూ ముందుకు సాగడానికి బాలికలు రెండింతలు పోరాటాన్ని ఎదుర్కొంటారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా బాలికలను నిరుత్సాహపరుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ కేసులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి సంఘటనలను నివారించడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని" ఆమె డిమాండ్ చేశారు.

ఒడిశాలో లెక్చరర్ లౌంగిక వేధింపులు భరించలేక బీఈడీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అదే తరహాలో అధ్యాపకుల వేధింపులు తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రేటర్ నోయిడాలో జరిగింది. పోలీసుల కథనం మేరకు. నోయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో ఓ విద్యార్థిని బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ రెండో సంవత్సరం చదువుతుంది. గత శుక్రవారం రాత్రి ఆమె క్యాంపస్‌లోని బాలికల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకోగా, తోటి విద్యార్థులు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

# ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా మేడారం ఆధునీకరణ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించేలా మేడారంలో ఆధునీకరణ పనులు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. భక్తుల అవసరాలకు పెద్దపీట వేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో పూజారుల అభిప్రాయాలు తీసుకుంటామని హామీనిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆదివాసీ సాంప్రదాయాలకు, పోరాటానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణ ఆధునీకరణపై మంత్రి సీతక్క సమీక్షించారు. భక్తుల సౌకర్యాల కోసం, ఆలయ పరిసరాల అభివృద్ధి కోసం చేపట్టబోయే మాస్టర్‌ప్లాన్‌పై చర్చించారు. ఆధునీకరణ పనుల ప్రణాళికపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా, మంత్రి సీతక్క పలు మార్పులను సూచించారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల్లో మార్పుల్లేకుండా ఆలయ ఆవరణలో చేపట్టాల్సిన ఆధునీకరణ పనులపై పలు సూచనలు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ..పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, మీడియా ప్రతినిధులకు అవసరమైన వసతుల కల్పనకు సంబంధించి స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. జంపన్న వాగు అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరయ్యాయనీ, భక్తుల సౌలభ్యం కోసం ఘాట్లను నిర్మిస్తామని తెలిపారు. వారం రోజుల్లో గద్దెల చుట్టూ ఆధునీకరణ పనులకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసి, పూజారుల ఆమోదంతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. భక్తుల కోసం మరిన్ని వసతులు కల్పించేందుకు కుంభమేళా లాంటి పెద్ద ఉత్సవాలలో వసతులు కల్పించిన ఏజెన్సీలను సంప్రదించి వారి సలహాలు తీసుకుని ముందుకెళ్తామన్నారు. మేడారానికి వెళ్లే అన్ని మార్గాల్లో ఆదివాసీ పోరాట



యోధుల విగ్రహాలు, చిహ్నాలను ప్రతిష్టిస్తామన్నారు. వచ్చే మేడారం జాతర లోపు పూర్తి చేయాల్సిన పనులపై మొదట దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ డైరెక్టర్ జి. సజన, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఎన్‌పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, ఏటూరు నాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, మిషన్ భగీరథ ఎన్‌సీ కృపాకర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటలకు నీటివిడుదల

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: వానాకాలం పంటలకు సమద్ధిగా నీరందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికాబద్ధంగా నీటిని విడుదల చేసి అద్భుత ఫలితాలు సాధించిందన్నారు. వ్యవసాయశాఖతో నీటిపారుదల శాఖా అధికారులు సమన్వయం చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడిని సాధించి యావత్ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఖరీఫ్ పంటకు నీటి విడుదలతో పాటు ఆధునిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో నీటిపారుదల శాఖాధికారులతో శనివారం మంత్రి ఉత్తమ్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యాదాస్‌నాథ్, సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఈఎన్సీలు అంజాద్ హుస్సేన్ , శ్రీనివాస్, రమేష్‌బాబు తదితరులతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల సీఈలు, ఎస్ఈలు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడూతూ వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్‌మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలుచేయాలని ఆదేశించారు. సాగునీటి అంశంలో ఏ ఒక్కరైతు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నీటి విడుదల విషయమై నీటిపారుదల శాఖా మొత్తం దష్టి కేంద్రీకరించి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వర్షాకాలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడితే ఎదురయ్యే పరిణామాల పట్ల ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రధాన ఆనకట్టలతో



పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో అతిభారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తులు వస్తే తక్షణమే నష్టనివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నట్టు ఆయన వెల్లడించారు. సుమారు 10 కిలో మీటర్ల దూరం సొరంగమార్గం పనులు పూర్తి చేసేందుకు గాను చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సొరంగం పనుల్లో అపారమైన అనుభవం కలిగిన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్బల్‌సింగ్‌ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా నియమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఆయన సాంకేతిక అనుభవంతో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంతో పాటు ఇతర సొరంగాలను పూర్తి చేసేందుకు దోహదపడతారని ఆయన చెప్పారు.

# 2027 వరకు సరికొత్త టెక్నాలజీతో బుల్లెట్ ట్రైన్లు

కంది :అమృత్ తెలంగాణ: దేశంలో 2027 వరకు ఊహించని విధంగా సరికొత్త టెక్నాలజీతో బుల్లెట్ ట్రైన్లు పట్టాలు ఎక్కనున్నట్టు కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. టెలికాం రంగంలో దేశం అగ్రగామిగా నిలిచేలా దేశవ్యాప్తంగా 90వేలకు పైగా టెలికాం టవర్లు ఏర్పాటు చేశామన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని ఐఐటీ హైదరాబాద్‌లో శనివారం 14వ స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రైల్వే శాఖకు సంబంధించి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 1300 పురాతన రైల్వే స్టేషన్లను కూల్చేసి వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తున్నామన్నారు. అందులో సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్ ఉన్నాయన్నారు. 2047నాటికి ప్రపంచ పటంలో భారత్ ఒక కొత్త మార్పుతో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి ప్రతి విద్యార్థీ తమ వంతు కృషి చేయాలని కోరారు.



# వెనుకబడిన ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎంపీ నగేష్ గారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు





సమావేశం హాజరైన మహిళలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా SSC లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. విద్యార్థులు చదువుల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్రం నుండి ఎయిర్ పోర్టు మంజూరేలా కృషి చేశామన్నారు. జిల్లా అభివృద్ధికి కేంద్రం అధిక నిధులను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు మాడవి రాజు దయాకర్. మయూర్ చంద్ర. సంతోష్. లింగు పటేల్. హనుమంతు శ్రీకాంత్ రవి ప్రసాద్ పటేళ్లు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యుల పరామర్శ

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జూలై 19 వెంపేట గ్రామానికి చెందిన వ్యక్తి పట్వారి రాజారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు అనంతరం మెట్పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాణవేణి సత్యనారాయణ న అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారిని కూడా పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రెవెన్యూ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, తిరస్కరణలు జరిగితే స్పష్టమైన కారణాలతో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమీకరించుకోవాలని సూచించారు. అలాగే, త్వరలో జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. మండలాల్లో, పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే – ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్, డిఎస్‌ఓ రాజేందర్, తహసీల్దార్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మా రేగుంట గ్రామ విద్యా వ్యవస్థను కాపాడండి మహాప్రభో

## టీచర్ బదిలీతో రోడ్డు పై బైటాయించి ధర్నా ఎస్సై హామీతో ఆందోళన విరమించిన గ్రామస్తులు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 19ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట ప్రాతమిక పాఠశాలలో 123 మంది విద్యార్థులు ప్రీ ప్రైమరి విద్యార్థులు 20 మంది మొత్తం 143 మంది విద్యార్తులుండగా 5 ఉపాధ్యాయులలో ఒక టీచర్ ని బదిలీ చేయగా విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు గ్రామస్తులు రెండు రోజుల క్రితం నిరసన తెలుపగా మీ టీచర్ ని మీ పాఠశాలలోనే ఉంచుతామని అధికారులు మభ్యపెట్టి విద్యార్థుల తల్లీ తండ్రులకు తెలియకుండా బదిలీ చేయడంతో విద్యార్థుల తల్లీ తండ్రులు యూత్ సభ్యులు గ్రామస్తులు రోడ్డు బైటాయించి ధర్నా చేశారు.. Deo Meo స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని విద్యార్థుల తల్లీ తండ్రులు, ఆల్ అసోసియేషన్ – స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, బొల్లారపు నరహరి యూత్ సభ్యులు గ్రామస్తులు అన్నారు.. సత్వరమే Deo,Meo సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయని యెడల సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు ట్రాఫిక్ జామ్ కావడంతో మల్లాపూర్ ఎస్సై రాజు వచ్చి విద్యార్థుల తల్లీ తండ్రులకు నచ్చ చెప్పి ధర్నా ను విరమింప చేశారు..ఈ కార్యక్రమంలో కుక్కుదుగు అశోక్,కుందేళ్ల రాజేష్, నల్ల శేషు,దూరిశెట్టి ప్రకాష్, శ్రీనివాస్, ఇనుగుర్తి ప్రసాద్,దువాక నరేష్,దండికె రవీందర్, వెంకటేష్, ముడంపల్లి శేఖర్, నరేష్,కాటిపెల్లి నారాయణ,ఎద్దండి గంగన్న,గౌతమ్, శ్రీకాంత్,మున్నా, ఆశిస్,రాకేష్, రాజు, ప్రణీత్, యాసిన్, సమీర్, కళ్యాణ్, వాసు, దేవరాజ్, లక్ష్మన్,వెంకటేష్, శేఖర్, నరేష్, చిన్న వెంకటేష్ మహిళలు విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్– మామడ మండలంలోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, వంట మనుషులు అనుభవం, భోజన మెనూ వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు స్వయంగా భోజనం వడ్డించారు. తర్వాత చిన్నారులతో కలిసి కూర్చొని ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. నీరు పోసిన కలెక్టర్, ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, మండల ప్రత్యేక అధికారి రాజనర్సయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జూలై 19 ప్రజా క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటుందని, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆద్వర్యంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని , విద్య,వైద్యం, వ్యవసాయ , పారిశ్రామిక రంగాలలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ శ్రీ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన నమాతాబాద్ కృష్ణకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, కనుక జగన్ , రాజారాపు సాగర్ పాల్గొన్నారు

# ఆదిలాబాద్ జిల్లాలో ఒక సంవత్సరం పాటు అగ్ మార్క్ ఇతర స్పెసిఫికేషన్ల ప్రకారం గుడ్లు (కోడి) సేకరణ కోసం జిల్లా స్థాయి-టెండర్ పై ప్రీ-బిడ్ సమావేశం





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో ఒక సంవత్సరం పాటు అగ్ మార్క్ ఇతర స్పెసిఫికేషన్ల ప్రకారం గుడ్లు (కోడి) సేకరణ కోసం జిల్లా స్థాయి–టెండర్ పై ప్రీ–బిడ్ సమావేశం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన టెండర్ నిబంధనలను స్పష్టం చేయడానికి, సందేహాలను పరిష్కరించడానికి, సేకరణ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి అంగన్‌వాడీ కేంద్రాలు, నివాస సంస్థలు (MJPTBCWREIS, TGTWREIS, TMREIS, TREIS, TGSWREIS, KGBVS మొదలైనవి) హాస్టళ్లు, మధ్యాహ్న భోజన పథకం మినహా ఇతర సారూప్య సంస్థల కింద లబ్ధిదారులకు ఒక సంవత్సరం పాటు టెండర్ ప్రక్రియ కొరకు సంబంధిత వెల్ఫేర్ అధికారులతో ప్రి బిడ్ సమావేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1448 అన్ని ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు నెలవారీ ఇండెంట్ ప్రకారం నెలకు మూడు సార్లు గుడ్లు ఇవ్వవలసిన సందర్భంగా అగ్ మార్క్ నియమ నిబంధనలు ప్రకారం ఇన్స్టిట్యూట్ లో డోర్ డెలవరి చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా టెండర్ వేసే కోళ్ల ఫారం యజమానులు సొంత కోళ్ల ఫారం ఉన్న వారు మాత్రమే టెండర్ వేయడానికి అర్హులని, ఆన్ లైన్ లో ప్రీ బిడ్ సమర్పించుటకు ఈ నెల 24 చివరి తేది అని అన్నారు. ఈ సమావేశం లో ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, DSCDO. సునీత , బిసి సంక్షేమ శాఖ అధికారి రాజలింగు dwo మిల్కా, AD ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఆరు జిల్లాల పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్ కోళ్ల ఫారం యజమానులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలి

## టీయూడబ్ల్యూజే ,ఐజేయూ అధ్యక్ష,కార్యదర్శులు కొండూరి రవీందర్ ,వెంక గారి భూమయ్య



పిల్లల తల్లిదండ్రులు

నిర్మల్ జిల్లా అమృత్ తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఐజేయూ నిర్మల్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను కమిటీ హైలైట్ చేసింది. వారి పిల్లల విద్యకు మద్దతు ఇవ్వాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఫీజు మినహాయింపు ఇవ్వాలని ప్రైవేట్ విద్యా సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులను కోరారు. ఈ చర్య జర్నలిస్టులపై భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, వారి పిల్లలు ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యను పొందేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డీఈఓ తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీని అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, జల్దా మనోజ్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమన్లు, జిల్లా సభ్యులు డిఎస్ మధు, రామచందర్, ప్రసాద్,కే. రమణ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థులతోనే సమాజంలో మార్పు జిల్లా కలెక్టర్ రాజర్షి షా






ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా శనివారం ఆరోగ్య జాతర గ్రామసభ కార్యక్రమం లో ఆరోగ్య తోట లో మొక్కలు నాటి, సరుకులను పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా కేంద్రం లోని ZPHS అంకోలీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రతినెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఆరోగ్య జాతర గ్రామసభ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య జాతర కార్యక్రమం లో విద్యార్థులు గ్రామసభ, డ్రగ్స్ పై ప్రదర్శించిన ప్రదర్శనను తిలకించి అభినందించారు. స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్ లు అందించారు అనంతరం న్యూట్రిగార్డెన్ ఆరోగ్య తోట, వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి, బియ్యాన్ని పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చటిస్తూ భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థులతో నే సమాజంలో మార్పు, మంచి ఆరోగ్య అలవాట్లు , చెడు అలవాట్లు దరిచేరకుండా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి, భవిష్యత్తులో వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులు డ్రగ్స్ పై చేసిన స్క్రిప్ట్ చాలా బాగుందని , మంచి ఆరోగ్య అలవాట్లతో చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకున్నారని, చెడు వ్యసనాలకు బానిసై సరిగా చదువుకోలేక భవిష్యత్తులో ఎదగలేకపోయారన్న విద్యార్థులు చేసిన ప్రదర్శనను అభినందించారు. విద్యార్థి దశలోనే మంచి నడవడికతో, చదువు పై దృష్టి కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మరొకరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, అందుకు ఇప్పటి నుండే కష్టపడి చదవాలని, మంచి మార్గం లో నడవాలని హితవు పలికారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో ప్రతి రోజూ ఆరు అంశాల పై అవగాహనతో పాటు వినూత్నంగా ప్రతీ నెల మూడవ శనివారం ఆరోగ్య జాతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులతో గ్రామసభ ఎలా నిర్వహిస్తారు, గ్రామసభలో సమస్యల పరిష్కారం, అందులోని అంశాల పై స్క్రిప్ట్ వివిధ అంశాల పై ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం న్యూట్రీ గార్డెన్ ఆరోగ్య తోటలో, వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి, మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం ఉందా, లేదా పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. సివిల్ సప్లై ద్వారా సరఫరా అవుతున్న బియ్యాన్ని పరిశీలించి, వివరాలను ప్రధానోపాధ్యాయులు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అధికారి , ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ముందు తలొంచిన శిఖరాలు...

అమృత తెలంగాణ : 'కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మహిళల శారీరక శక్తి సన్నగిల్లుతుంది. ముఖ్యంగా తల్లయ్యినప్పుడు మనుపటిలా వారు ఏ పనీ చేయలేరు' అని చాలామంది అపోహపడతారు. కానీ, క్రీడారంగంలో ఉన్న ఎందరో మహిళలు, మాతృత్వం పొందిన తరువాత కూడా క్రీడల్లో రాణిస్తున్నారు. బిడ్డలనెత్తుకుని పరుగులు పెడుతున్న వారు, అవార్డులు, ప్రశంసలు దక్కించుకుంటున్నవారూ ఉన్నారు. అలాంటి వారి కోవలోకే వస్తారు మధ్యప్రదేశ్‌కి చెందిన పర్వతారోహకురాలు భావ్నా దెహరియా. ఎవరెస్ట్ శిఖరం ఎక్కిన ఆమె అనుభవం, మాతృత్వం పొందిన తరువాత కూడా కొనసాగేలా చేసింది. ప్రసవం అయిన కొన్ని గంటలకే శిక్షణ తీసుకోవడం ప్రారంభించి అనుకున్న లక్ష్యం చేరుకున్న తెగువ ఆమె సొంతం.

చింద్వారా జిల్లా, తమియా ఆదివాసీ గ్రామానికి చెందిన 33 ఏళ్ల భావ్నా, మాతృత్వం తన కలలకి అవరోధం కాదని నిరూపించడంలో విజయం సాధించారు. చాలామంది మహిళలు పిల్లలు పుట్టడంతోనే తమ కలలని, లక్ష్యాలని పక్కన పెడుతుంటారు. బిడ్డకి పాలివ్వడం, నిద్ర లేని రాత్రుళ్లు గడపడంతో ఎక్కడ లేని నిస్సత్తువ వారిని కమ్మేస్తుంది. కానీ భావ్నా ఆ పరిస్థితిని అధిగమించింది. తనలాంటి అమ్మలెందరికో స్ఫూర్తిగా నిలిచింది.

పర్వతారోహకురాలిగా భావ్నా ప్రయాణం ప్రతి అడుగూ సాహసంతో కూడినదే! 2019 మే 22న ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడానికి కొన్ని నిమిషాల ముందు ఆక్సిజన్ మాస్క్ లీక్ అయ్యింది. ఆక్సిజన్ అందక ఊపరితిత్తులు మండుతున్నట్లుగా ఉన్నా లక్ష్యాన్ని చేరుకుంది. 90 నిమిషాల పాటు మాస్క్ లేకుండా భగభగమండే సూర్యకాంతిలోనే ప్రయాణం కొనసాగించింది. ఆ క్షణం ఆమె సాధించిన ఆ విజయం మధ్యప్రదేశ్ నుంచి ఎవరెస్ట్ ఎక్కిన మొదటి మహిళగా తన పేరుని చరిత్రలో లిఖించేలా చేసింది.

పర్వతారోహణంపై ఉన్న మక్కువతో భావ్నా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసింది. నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ నుండి మౌంటెనరీంగ్‌లో డిప్లొమా సాధించింది. ఎవరెస్ట్‌తో పాటు ఆఫ్రికాలోని కిలిమంజారో, ఆస్ట్రేలియాలోని కోషికోజ్కో, దక్షిణ అమెరికాలోని కెర్రో అకాంక్గావాతో పాటు మన దేశంలోని మనిరాంగ్, యునమ్ పర్వతాలను కూడా భావ్నా అధిరోహించింది.

2020లో యూరప్‌లోని ఎల్బ్రస్ పర్వతాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రయాణించాలనుకున్న భావ్నా కోవిడ్ వల్ల ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఆ తరువాత పెళ్లితో ఆమె జీవితం మరో అధ్యాయానికి తెరదీసింది.

'బిడ్డ పుట్టింది. ఇక నీ ప్రయత్నాలకు స్వస్తి చెప్పు' అన్న మాటలు ఆమె చుట్టూ ప్రతిధ్వనించాయి. అయితే 'బిడ్డ తన ప్రయాణానికి అడ్డు కాదు, తన లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయగల స్ఫూర్తి' అని వారికి చెప్పింది. ప్రసవం అయిన కొన్ని గంటలకే శిక్షణ కోసం బయల్దేరింది. ఈ సందర్భాన్నే భావ్నా ఇలా చెబుతోంది. 'మాతృత్వం తరువాత చాలామంది ఆడవాళ్లకి ఎదురయ్యే పరిస్థితే నాకు ఎదురైంది. అయితే నేను వాటిని అధిగమించాను. శిక్షణ, బిడ్డ ఆలనా పాలనా రెండింటినీ సమన్వయం చేసుకున్నాను. మన సంకల్పం దృఢంగా ఉంటే ఇది సాధ్యమే' అంటోంది.

భావ్నా సాధించిన విజయాలు ఇప్పుడు ఆమెని ప్రత్యేకంగా నిలబెట్టాయి. తన ప్రయాణం మరికొంతమందికి ప్రేరణగా నిలవాలని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్వచ్ఛంద సంస్థని నెలకొల్పి ఎందరో యువతని ముఖ్యంగా పేదరిక కుటుంబాల్లోని యువతని క్రీడలవైపు రాణించేలా ప్రోత్సహిస్తోంది. 2022లో మధ్యప్రదేశ్ రాష్ట్రం తరపున మోటివేషనల్ స్పీకర్‌గా, ఫిట్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా కీలక బాధ్యతలు పోషించింది.

భావ్నా అధిరోహించిన ప్రతి శిఖరాగ్రం, మహిళలు ఎక్కడి నుంచి వచ్చినవారైనా, ఏ పరిస్థితుల్లో ఉన్నా, జీవితంలో ఎలాంటి పాత్రను పోషించినా లక్ష్యం చేరుకునే శక్తి వారికి మళ్లీ మళ్లీ వుంటుందనే నమ్మకాన్ని ఇస్తోంది.



కేవీఎల్ రాములు, అమృత్ తెలంగాణ సీనియర్ రిపోర్టర్ స్టేట్ బ్యూరో

# విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

రానున్న పంచాయితీ ఎలక్షన్లకు పూర్తిగా సంసిద్ధమై ఉండాలి.

సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.

పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సత్వర న్యాయం చేయాలి.

రాత్రి సమయాలలో బీట్ పద్ధతిని సక్రమంగా నిర్వర్తిస్తూ నేరాలను అరికట్టాలి.

పోలీస్ స్టేషన్లో ఎలాంటి పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి

విధులలో నిర్లక్ష్యాన్ని వహించకుండా ఉండాలి

స్థానిక మావలా పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : శనివారం స్థానిక మావల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. రానున్నది ఎన్నికల సమయం ప్రతి ఒక్కరూ పూర్తి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. పట్టణంలో మరియు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న వార్డుల మరియు గ్రామాల కు కేటాయించిన విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలాంటి సమాచారం అయినా ముందుగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు అందే విధంగా సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క పోలీసు కు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసు కు శుభ్రమైన యూనిఫామ్, నీట్ సేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. స్టేషన్లో ఉన్న పాత వాహనాలపై తగు చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సిబ్బందిని కేటాయించి సత్వర న్యాయం అందించే విధంగా ప్రజలలో పోలీసు పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారి తో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసి కోర్టులో కేసుల స్థితిగతులపై నేరస్తులకు శిక్షలు పడేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పోలీస్ స్టేషన్ నందు రోల్ కాల్ నిర్వహిస్తూ సిబ్బంది పనితీరును పరిశీలించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. క్రమశిక్షణతో మరియు కష్టపడి పనిచేసే పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రాత్రి సమయాలలో బీట్ సిస్టం సక్రమంగా నిర్వర్తిస్తూ ఎలాంటి దొంగతనాలు నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఎలాంటి సమాచారమైన అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గంజాయి, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. డయల్ 100 సిబ్బంది సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకొని బాధితులకు ఎలాంటి నష్టం చేకూర్చకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు ఎల్ ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, యూనుస్, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ 45 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సుమారు రూ:12 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయుష్మాన్ భారత్ ను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.. కార్యక్రమంలో

నాయకులు ఆకుల ప్రవీణ్. మయూరి చంద్ర కృష్ణ యాదవ్ శ్రీనివాస్. జోగు రవి దయాకర్ అశోక్ రెడ్డి రాకేష్ మహేందర్. తదితరులు పాల్గొన్నారు

# హియరింగ్ ఎయిడ్ కిట్ అందజేసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల్ కనుగుట్ట గ్రామానికి చెందిన నవ్య రిషిక కి హియరింగ్ ఎయిడ్ కిట్ కావాలి అని గత కొన్ని రోజుల క్రితం అశ్విన్ రెడ్డి అన్న దృష్టికి తీసుకెళ్లగా అన్న గారు బాలిక ఆరోగ్య పరిస్థితి ని అడిగి యోగ క్షేమాలు తెలుసుకొని స్పందించి తప్పకుండ ఇప్పిస్తానని ఆరోజు హామీ ఇచ్చి నేడు 3,45000 రూపాయలు విలువైన హియరింగ్ ఎయిడ్ కిట్ ని నవ్య రిషికకు అందచేశారు.అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో రిషిక ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని రిషికకు తాను అండగా ఉంటానని తెలియచేసారు. రిషిక తండ్రి రాజు మాట్లాడుతూ నా కూతురికి హియరింగ్ ఎయిడ్ వచ్చేలా కృషి చేసినందుకు అశ్విన్ అన్న గారికి తమ్ముడు అనీష్ కి ధన్యవాదములు తెలియచేస్తూ అశ్విన్ రెడ్డి అన్న గారిని శాలువాతో సన్మానించారులి . ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్, ప్రవీణ్, మహేష్, రామ్ లక్ష్మణ్ గౌడ్, భాశెట్టి శివ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యల పరిష్కారమే మున్సిపాలిటీకి ప్రాధాన్యం: కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట :అమృత్ తెలంగాణ: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చక్కటి అవగాహన కలిగి, వాటి పరిష్కారానికి ముందుండాల్సిన బాధ్యత మున్సిపాలిటీదేనని కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక 42వ వార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో చోటు చేసుకున్న సమస్యలపై తక్షణమే స్పందించేలా అధికారులను ఆదేశించామన్నారు.వార్డులోని రోడ్లు, డ్రైనేజీ, కూపన్ల పంపిణీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై స్థానికులు చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు డీ.ఇ .సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టిపిఒ ఉయ్యాల సోమయ్య ,మాజీ కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ ,చలమళ్ళ నర్సింహా ,ఏ.ఇ తిరుమలయ్య ,వార్డు అధికారి రామసాని ప్రణీత ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ , రుద్రంగి రవి ,పాండురంగా చారి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దగుట్ట రంగనాయక స్వామి శ్రావణమాస ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



జడ్చర్ల:అమృత్ తెలంగాణ: శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని రంగనాయక స్వామి దేవాలయం పెద్దగుట్ట పై శ్రావణమాస ఉత్సవాలను 25 వ తేదీ నుండి 22/08/2025 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి. పాత బజార్ హనుమాన్ టెంపుల్ దగ్గర ఉదయం 9:30 గంటలకు గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యక్షులు కాల్వ రామ్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దర్శనం కోసం వాహనాలను ఏర్పాటు చేసాము 25వ తేదీ ఉదయం హనుమాన్ టెంపుల్ నుండి కళశాలతో గుట్ట పైకి నడుచుకుంటూ భజనలు కీర్తనలు పాడుకుంటూ వెళ్లి పూజ కార్యక్రమాలు చేస్తారు

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్

కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

అధికారులపై ఆగ్రహం..

మండలంలో 742 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 83 ఇండ్లు మాత్రమే రౌండింగ్ కావడంతో అధికారులను పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో బుధవారం నాటికి 50% గ్రౌండింగ్ పూర్తి కావాలని లేనిపక్షంలో ఆయా గ్రామాల కార్యదర్శులు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిపై గ్రామపంచాయతీలవారిగా కార్యదర్శులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గ్రౌండింగ్ కానీ గ్రామాలలో వెంటనే ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

వనమహోత్సవం పై సమీక్షిస్తూ వనమహోత్సవం కింద మండలానికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం గుంతలతవ్వకం, మొక్కలు నాటడం సకాలంలో పూర్తి చేసి విజయవంతం చేయాలన్నారు.నాటిన మొక్కలన్నింటిని సంరక్షించాలని చెప్పారు.



వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎంపీడీవో పెరుమళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు జయప్రద, శ్రీధర్, పెద్దయ్య అశోక్ తదితరులున్నారు.

# సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి..




పెద్దవూర :అమృత్ తెలంగాణ: తిరుమలగిరి(సాగర్) మండలం రంగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పాశవారిగూడెం గ్రామానికి చెందిన పాశం పద్మకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.22,500 విలువ గల చెక్కును శనివారం నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులుమంకెన కోటిరెడ్డి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, అనుముల మండలం, మాజీ ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి సాగర్ మండల మాజీ మండల అధ్యక్షుడు బివి రమణ రాజు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, రంగుండ్ల తాజా మాజీ ఉపసర్పంచ్ బాబురావు నాయక్, సర్దార్ నాయక్, శ్రీనివాస్నాయక్ సర్దార్, షేక్ జానీ, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం..

జన్నారం :అమృత్ తెలంగాణ: ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, అహర్నిశలు ప్రజాసేవ గిరిజన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకోబోమని ఆదివాసీ గిరిజన సంఘం జన్నారం మండల అధ్యక్షుడు రాయి సిండ్డం కాళీ , మండల ఏఎంసీ డైరెక్టర్ సోనేరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఎస్.కె గ్రూప్స్ కృష్ణ, డిజిటల్ మైక్రో ఫైనల్స్ కు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై బిఆర్ఎస్, బిజెపి నాయకులు బురద చల్లాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హడాయి హనుమంతరావు, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు కురుమేత ధర్మ పటేల్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు మరస కోల వసంత్ గంగు పటేల్ పరిశాక జైతు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు నోటుపుస్తకాలు పంపిణి

వలిగొండ : అమృత్ తెలంగాణ: మండలంలోని గోకారం, వర్కట్ పల్లి, సంగె, నేలపట్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గోకారంలోని చెర్క జగన్నాధం మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భముగా ట్రస్ట్ ఛైర్మెన్ పబ్బు నారాయణ మాట్లాడుతూ జగన్నాధం గ్రామ సర్పంచుగా పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆయన జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటుచేశామని, ట్రస్ట్ ద్వారా 3 సంవత్సరాలుగా విద్యార్థులకు అవసరం అయ్యే బ్యాగులు, నోటుపుస్తకాలు అందజేస్తున్నామని అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు పంపిణి చేశామని




విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తుర్కపెల్లి సురేందర్, నారి రామస్వామి, కవిడే సురేష్, పబ్బు యాదగిరి, మల్లేశం, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ నాయక్ చిత్ర పటానికి క్షీరాభిషేకం.

జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండలం కలమడుగులో గ్రామంలో శనివారం బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జంగం సంతోష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గంలో యువత 1000 మందికి పైగా నిరుద్యోగులకు ప్రయివేటు ఉద్యోగాలు కల్పించి, వారి కుటుంబాలకు అండగా నిలిచిన మహా నేత జాన్సన్ నాయక్ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో యువతకి ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడంలో జాన్సన్ నాయక్ చేసిన సేవలు అభినందనీయమన్నారు. జాన్సన్ నాయక్ లాంటి నాయకున్ని రాబోయే రోజుల్లో ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ యువతకు ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇలాంటి నాయకునికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కలమడుగు నర నారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్వదేశ్ రావు, జక్కుల శ్రీను,పెద్దోళ్ల శంకర్,దేవేందర్, బుచ్చన్న,రాజేశం,అంజి,గోపి,ఇమ్రాన్,ఉదయ్, కిరణ్,రవి,సత్తాన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

# వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.

# జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.


# ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్

తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.






# అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హోమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com